# మన తండ్రియైన దేవుడు

## (God our Father)

**పాఠ్యోద్దేశం** : క్రైస్తవుని మానసిక వాతావరణం మీద "దేవుడు, మన తండ్రి" అనే భావాల సంయుక్త ఫలితం ఎలా వుంటుందో చూపించుట.

## ఉపోద్ఘాతం.

మన సృష్టికర్త అయిన దేవుడు సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడు, సర్వాంతర్యామి, నిత్యుడు, ప్రేమాస్వరూపి అని ఎరగటం క్రైస్తవులమైన మనకు నిజంగా అద్భుతమైన సంగతే! దేవుని లక్షణాల్ని మరో విధంగా చెప్పాలంటే ఆయన అత్యంత శక్తిగలవాడు, సమస్తాన్ని ఎరిగినవాడు, అంతటా ఉన్నవాడు, నిరంతరం ఉండేవాడు, మరియు ప్రేమించువాడు. దేవుడు ఈలాంటి వాడని నమ్మటం వలన కలిగే విలువ క్రైస్తవుని మానసిక వాతావరణాన్ని ఎంతగా ప్రభావితం చేస్తుందో ఆలోచిస్తే మనం ఆశ్చర్యపడక తప్పదు. మానవతావాది గానీ, లేదా నాస్తికుడు గానీ కలిగి ఉండే మానసిక వాతావర ణంతో క్రైస్తవుని మానసిక వాతావరణాన్ని సరిపోల్చి చూస్తే క్రీస్తునందు మనం ఎంతటి గొప్ప ఆశీర్వాదాన్ని అనుభవిస్తున్నామో మరింత బాగుగా గ్రహించుకోగలుగుతాం. అయి నప్పటికి, "దేవుడు, మన తండ్రి" అనే భావాల **సంయుక్త ఫలితం** క్రైస్తవుని మానసిక వాతావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో ఆలోచిస్తే, ఈ రెండు నమ్మకాల కలయిక ద్వారా కలిగిన శక్తివంతమైన దీవెననుబట్టి మనం ఆనందంతో ఉప్పొంగిపోతాం సంయు క్తవాదం లేక సమాహార వాదం అంటే ఏమిటి? వేరువేరు భావాలు ఒకదానికి ఒకటి స్వతంత్రంగా పని చేసినప్పుడు కలిగిన మొత్తం ఫలితంకంటే అవన్ని కలిసి పనిచేసి నప్పుడు కలిగిన ప్రభావం అధికంగా ఉంటుంది అనేదే సంయుక్తవాదం.

ఈ పాఠంలో మనం చదువుకోబోయే రెండు సంగతులు లేక భావాలు ఏవంటే, ఒకటి దేవుడు సృష్టికర్త రెండు దేవుడు మన తండ్రి. మొదటిగా, దేవుని లక్షణాలను గూర్చి క్లుప్తంగా చదువుకొని, ఆ తరువాత దేవుడు మన తండ్రి అనేభావాన్ని ఆలోచిం చుదాం. రెండవదిగా, ఈ రెండు భావాలను సంయుక్తం చేసి "క్రీస్తునందు" క్రైస్తవుని వాతావరణం మీద వాటి సంయుక్త ప్రభావం ఎలా ఉంటుందో ఆలోచించుదాం. దేవుని గూర్చిన సత్యము అని పేరిడిన మొదటి భాగంలోని మొదటి పాఠంలో ప్రస్తావించిన దేవుని లక్షణాలు ఈ పాఠం మొదటి భాగంలో కూడా తిరిగి చెప్పబడ్డాయి. ఎందుకంటే, ఈ పాఠం యొక్క ఉద్దేశాన్ని అర్థం చేసుకోటానికి అవి చాలా ముఖ్యం.

## పాఠము

మానవాళి ప్రారంభం దేవుని వల్లనే కలిగిందని నమ్మే మనం మన మనస్సునందు దేవుని నిలుపుకొని మన జీవితాలను దృష్టిస్తాము. దేవుని యొక్క లక్షణాలు మన జీవితాలకోసం స్థిరమైన పునాదిని రూపొందిస్తాయి. దేవుని స్వభావం సంపూర్ణమైంది. మరియు మనం మనసొంత పరిపూర్ణవాస్తవికతను చేరుకోటానికి మనం చేసే ప్రయత్నా లపై దేవుని యొక్క స్వభావలక్షణాలు అనుకూల ప్రభావాన్ని చూపుతాయి. వాస్తవ సత్యానికి అనుగుణంగా జీవితాలను సరిదిద్దుకోటానికి మనం ఇష్టపడుతున్నాం.

సృష్టికర్తయైన దేవుడు సర్వశక్తిగలవానిగా తనను తాను అబ్రాహాముకు పరిచయం చేసుకున్నాడు (ఆది. 17:1). ఆ మీదట, "దేవునికి అసాధ్యమైనదేదైనా కలదా?" అని ఆయన అబ్రాహామునే అడిగినాడు (ఆది. 18:14). "దేవునికి సమస్తము సాధ్యమే" అని యేసు తన శిష్యులతో చెప్పారు (మత్తయి 19:26). దేవుడు **సర్వశక్తిమంతుడు** అంటే, సమస్తాన్ని చేయగల శక్తిగలవాడు. ఈ పాఠంలో మనం ఆలోచించే దైవలక్షణా లలో ఈ లక్షణం కూడా ఉంటుంది. దేవుడు **సర్వజ్ఞుడు** అని కీర్తనల గ్రంథకర్త చెప్పాడు. అంటే, దేవుడు సమస్తాన్ని ఎరిగినవాడు. అతడు చెప్పినట్లు, "మన ప్రభువు గొప్పవాడు ఆయన అధిక శక్తి గలవాడు. ఆయన జ్ఞానమునకు మితిలేదు." (కీర్తన. 147:5).

"మనుష్యులు లక్ష్యపెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు. మనుష్యులు పై రూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును" అని దేవుడు సమూయేలుతో చెప్పాడు (1 సమూ. 16:7). "దేవుడు సమస్తమును ఎరిగి యున్నాడు" అని యోహాను ప్రకటించాడు (1 యోహాను 3:20). అంతేకాదు, దేవుడు **సర్వాంతర్యామి** లేదా అంతటా ఉండువాడు (యిర్మీయా 23:23,24). "వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందురేమోనని... ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు" అని గ్రీకుతత్వ జ్ఞానులతో అపొస్తలుడైన పౌలు చెప్పాడు (అపొ. కార్య. 17:26-28).

దేవుని యొక్క **నిత్యత్వానికి** మోషే సాక్ష్యం పలికాడు. "పర్వతములు పుట్టక మునుపు, భూమిని లోకమును నీవు పుట్టింపకమునుపు యుగయుగములు నీవే దేవుడవు" అని అతడు పలికాడు (కీర్తన. 90:2). అయితే, అపొస్తలుడైన యోహాను దేవుని లక్షణములకు "ప్రేమ" అనే లక్షణాన్ని కూడా చేర్చాడు (1 యోహాను 4:7,8). ప్రేమ అనేది ఒక వ్యక్తికి ఉండే లక్షణం. కాబట్టి, దేవుడు ఒక వ్యక్తి అని చెప్పవలసి ఉంటుంది. దేవుడు దైవికమైన వ్యక్తి కనికరహృదయుడు, దయామయుడు, క్షమించువాడు (ఫిలిప్పీ. 2:27; ఎఫెసీ. 4:32). ఆయనకు రోషం, కోపం

ఉన్నాయి. అయితే, పైన చెప్పిన లక్షణాలతో పాటుగా ఆయన పరిశుద్ధుడు మరియు నీతి మంతుడునై ఉన్నాడు (రోమా 3:5; 1 పేతురు 1:14-16; నిర్గమ 20:5). ఆయన చూపే ఉగ్రత, రౌద్రము అనే లక్షణాలలో ఆయనకోపం ప్రత్యక్షపరచబడుతుంది. అంటే, "భేదములను పుట్టించి, సత్యమునకు లోబడక, దుర్నీతికి లోబడువారి" పై తీవ్రమైనదియు, ఎల్లప్పుడూ నిలుచునదియునైన కోపమును ఆయన ఉగ్రతదినమందు కుమ్మరిస్తాడు (రోమా. 2:5-9).

మానవతావాది లేదా నాస్తికుని యొక్క జీవన దృక్పథం విశ్వాసియొక్క జీవన దృక్పథానికి ఎందుకు భిన్నంగా ఉంటుందో మనం చూడగలము. అదే రీతిలో, దేవుణ్ణి కేవలం సృష్టికర్తగా నమ్మే క్రైస్తవులయొక్కయు, ఆయనను తండ్రిగాను, సృష్టికర్త గాను విశ్వసించే క్రైస్తవులయొక్కయు, మానసిక వాతావరణాలలో చాలా భేదం ఉంటుంది.

*ఆకాశమందైనను భూమి మీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి ఆయన నుండి సమస్తమును కలిగెను ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే ఆయన యేసుక్రీస్తు ఆయన ద్వారా సమస్తమును కలిగెను మనము ఆయన ద్వారా కలిగినవారము.* *1 కొరింథీ 8:6.*

దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తులో నుండి పిలిచిన సందర్భంలో "దేవుడు తండ్రి" అనే భావం మొదటిసారిగా లేఖనాలలో ప్రకటింపబడింది. "అప్పుడు నీవు ఫరోతో- ఇశ్రాయేలు నా కుమారుడు, నాజ్యేష్ఠపుత్రుడు" అని చెప్పవలెనని దేవుడు మోషేతో చెప్పాడు (నిర్గమ. 4:22). "మీరు జీవముగల దేవుని కుమారులైయున్నారు"ని హోషేయ ప్రవక్త ఇశ్రాయేలీయులను గూర్చి చెప్పాడు (హోషేయ 1:10). అప్పటి నుండి తన ప్రజలకు సంబంధించి దేవుడు బైబిలులో ఎప్పుడు ప్రస్తావించబడినా తండ్రిగానే ప్రదర్శింపబడ్డాడు. దేవుని కుమారత్వపు పథకం ఇశ్రాయేలీయులతోనే ఆరంభమైందని మనం తలంచరాదు. ఎందుకంటే, మనలను తన యొక్క పుత్రులుగా దత్తత చేసుకొనే సంకల్పాన్ని దేవుడు జగత్తుపునాది వేయకముందే సంకల్పించాడు (ఎఫెసీ. 1:3-6). దేవుడు తండ్రి అనే భావాన్ని క్రైస్తవులు అర్థం చేసుకొన్నారని క్రొత్త నిబంధన రచయితలు భావించారు. ఈ వాస్తవాన్ని ఈ క్రింది లేఖనాలు ఋజువు చేస్తాయి.

| | |
|---|---|
| దేవుడు మహిమాస్వరూపియగు తండ్రి. | ఎఫెసీ. 1:17-19 |
| దేవుడు కనికరముచూపు తండ్రి. | 2 కొరింథీ. 1:3 |
| దేవుడు జ్యోతిర్మయుడగు తండ్రి. | యాకోబు 1:17 |
| దేవుడు ఆత్మలకు తండ్రి. | హెబ్రీ. 12:9 |

"పేటర్"అనే గ్రీకు పదం నుండి తండ్రి అనే మాట తర్జుమా చేయబడింది. దాని మూలధాతువు, పోషకుడు, సంరక్షకుడు, మరియు సహాయకుడు అనే భావాన్ని తెలియజేస్తుంది. **తండ్రి లేదా సంరక్షకుడు** అనే బైబిలు భావానికి తప్పిపోయిన కుమారుడు అనే ఉపమానం అత్యంత శ్రేష్టమైన ఉదాహరణ. ఈ ఉపమానంలో చెప్పబడిన తండ్రిపాత్రలోని లక్షణాలను మన తండ్రియైన దేవునికి కూడా అన్వయించగలం. దయచేసి, లూకా 15:11-32 వరకూ చదివి, ఆ మీదట ఈ ఉపమానంలో మనం చూడగల్గిన, ఆరోగ్యవంతమైన తండ్రి -కుమారుల సంబంధాలు కొన్నింటి జాబితాను తయారు చేద్దాము.

ఈ సందర్భంలోఈ పాఠం యొక్క **ఉద్దేశా**న్ని మరలా ప్రస్తావించుకుందాం. విశ్వాసియైన క్రైస్తవుని మానసిక మరియు ఆత్మీయ వాతావరణం మీద సృష్టికర్తయైన దేవుడు మరియు తండ్రియైన దేవుడు అనే భావాల సంయుక్త ఫలితం ఎలా వుంటుందో తెలిసికోవాలనేదే చెప్పాలంటే, ప్రతి వ్యక్తి అతడు/ ఆమె తన ప్రపంచములో జీవిస్తారు. మన సొంత గదిలో మనముంటాము. అప్పడప్పుడు బయటకు వచ్చి, అదే అహపు హద్దులు వృద్ధి చేసుకొన్నవారితో సాంఘీకరిస్తాము. మన మానసిక, ఆధ్యాత్మిక వాతావరణం మన ప్రపంచంలో, మన గదిలో, మన అహపు హద్దులలో ఎవరికి వారికి ప్రత్యేకముగా ఉంటాము. మన ఉద్దేశం మన కుతూహలం. చెప్పాలంటే, ప్రతివ్యక్తి అతడు, ఆమె తన ప్రపంచంలో జీవిస్తారు. మన సొంత గదిలో మనం ఉంటాం. అప్పుడప్పుడు బయటికి వచ్చి, అదే అహపు హద్దులు వృద్ధిచేసు కొన్నవారితో సాంఘీ కరిస్తాము. మన మానసిక, ఆధ్యాత్మిక వాతావరణం మన ప్రపంచంలో మన గదిలో, మన అహపు హద్దులు ఎవరికి వారికి ప్రత్యేకముగా ఉంటాయి. ముఖ్యంగా, దేవుని యొక్క సర్వశక్తి మొదలగు ఇతరమైన లక్షణాలను మనం ఆలోచించిన తరువాత, సృష్టికర్త యైన దేవునితో మనం కలిగివున్న ఆరోగ్యకరమైన సంబంధం వలన లభించిన మేలును అభినందించగలం. తప్పిపోయిన కుమారుడు అనే ఉపమానం నుండి మనంసేకరించిన సమాచారం ద్వారా ఉత్తమ పితృత్వం ఒక బిడ్డ జీవితానికి ఎంత విలువైందో మనం చూడగలం. ఏది ఏమైనా **సృష్టికర్తయైన దేవుణ్ణి మన తండ్రిగా** మనం కలిగినపుడు మన యొక్క మానసిక వాతావరణం మీద ఈ రెండు భావాల సంయుక్త ఫలితం ఎలా వుంటుందో నేర్చుకోవటం ఈ పాఠంలో మన ఉద్దేశం.

ఉదాహరణకు- "అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికీ పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు" అని చెబుతూ అపొస్తలు డైన పౌలు రెండు గొప్పభావాలను సంయుక్తం చేసాడు (ఎఫెసీ. 4:4-6). ఈ రెండు భావాలతో ఒక భావం 2 కొరింథీ. 6:16-18 లో కూడా వుంది. దేవుని మాటలను పౌలు ఎత్తి చెబుతూ "...మీకు తండ్రినై ఉందును" అని వ్రాసాడు. రోమా 4:21లో రెండవ భావం వుంది. ఈ వచనంలో పౌలు అబ్రాహాము యొక్క విశ్వాసాన్ని ధృవ పరిచాడు. "(అబ్రాహాము) దేవుని మహిమపర్చి, ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి, విశ్వాసము వలన బలము పొందెను."

ఈ రెండు భావాల సంయుక్తఫలితం ఏదనగా తాను వాగ్దానం చేసినదానిని నెరవేర్చ టానికి శక్తి గల్గిన ప్రేమా స్వరూపియైన పరలోకపు తండ్రిని క్రైస్తవులు కలిగి వుండటమే. కొన్ని సార్లు రాజకీయ నాయకులు మంచి ఉద్దేశాలతో ప్రేమ పూర్వకమైన వాగ్దానము లను చేస్తారు, కాని ఆ తరువాత వారు వాగ్దానము చేసిన వాటిని జరిగించడానికి శక్తి కలిగియుండలేదని కనుగొంటారు.

సర్వశక్తిమంతుడైన దేవుడు పరిశుద్ధుడు మరియు ఆయన నీతిని జరిగించువాడై యున్నాడు. ఎందుకంటే ఆయనే దేవుడైయున్నాడు, యోహాను చెప్పాడు, "దేవుడు వెలుగైయున్నాడు; ఆయన యందు చీకటి ఎంతమాత్రమును లేదు" 1 యోహాను1:5. "క్రీస్తునందలి" దేవుని కృపను బట్టి క్రైస్తవులు "వెలుగు సంబంధులను పగటి సంబంధులునై యున్నారు" 1 థెస్స. 5:5. ఈ పాఠంలో "క్రీస్తునందున్న మానసిక మరియు ఆత్మీయ వాతావరణము అంటే అర్థం ఇదే. మనం లోకంలో జీవిస్తూ ఉన్నప్పటికీ మనకున్న అహం సరిహద్దులలో మన వాతావరణము పూర్తిగా వ్యత్యాసమైనది. పౌలు ఫిలిప్పీ సంఘమును హెచ్చరించాడు; "మీరు మూర్ఖమైన వక్రజనము మధ్య, నిరపరాధు లును నిష్కళంకులును అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు, సణుగులును సంశయము లును మాని, సమస్త కార్యములను చేయుడి. అట్టి జనముమధ్యను మీరు జీవ వాక్యమును చేత పట్టుకొని, లోకమందు జ్యోతుల వలె కనబడుచున్నారు" ఫిలిప్పీ. 2:14-16.

తప్పిపోయిన కుమారుడు అనే ఉపమానంలోని తండ్రీ -కుమారుల సంబంధం లో బిడ్డ యందు తండ్రి చూపే స్థిరమైన ఆసక్తిని మనం చూడగలం. తత్ఫలితంగా, కుమారుడు లేదా కుమార్తె తమ జీవితాలలో ఒక సముచిత స్థానం కలిగినవారు అవుతారు. అంతేకాదు తండ్రికి మహిమ ఉందని, ఆ మహిమలో కుమారుడు భాగం పంచుకోగలడని కూడా మనం అర్థం చేసుకోవచ్చు. ఆలాగే, ఉపమానంలోని తండ్రి తన బిడ్డల ప్రాథమిక అవసరాలుతీర్చటానికి సంపద కలిగివున్నాడని గ్రహించ వచ్చు. ఈ ఉపమానంలో మనం మరొక ముఖ్య విషయం గుర్తించాలి. అదేమంటే, ఇంటిలోనే ఉండటం లేదా ఇంటిని విడిచి వెళ్లిపోవటం అనే అవకాశం కుమారుడికి ఇవ్వబడింది. ఆఖరివిషయంగా, బిడ్డలను క్షమించేశక్తి తండ్రికి ఉందని నేర్చుకోగలం. దేవుడు మన తండ్రి అనే భావం బైబిలుగ్రంథం అంతటా ప్రస్తావించబడినప్పటికీ, క్రైస్తవుని జీవితంలో ఆ భావం చూపే ప్రభావంలో అధిక భాగాన్ని ఈ క్రింది లేఖనం సంక్షిప్తంగా వివరించింది.

> *మన ప్రభువైన యేసుక్రీస్తును, మనలను ప్రేమించి, కృపచేత నిత్యమైన ఆదరణయు, శుభ నిరీక్షణయు అనుగ్రహించిన మన తండ్రియైన దేవుడును, మీ హృదయములను ఆదరించి, ప్రతి సత్కార్యమందును ప్రతి సద్వాక్యమందును మిమ్మును స్థిరపరచును గాక.* *2 థెస్స. 2:16, 17*

నిత్యమైన ఆదరణ, శుభనిరీక్షణ అనేవి మన మానసిక వాతావరణం మీద తండ్రియైన మన దేవుడు చూపే ఫలితం. మన జీవితాల్లోని ఈ దీవెనలు మన హృదయాలను బలపరిచి, ఆదరిస్తాయి. అంతేకాదు ప్రతిసత్కార్యమందు, సద్వాక్య మందు మనలను స్థిరపరుస్తాయి. ఈ లోకంలో క్రైస్తవ జీవిత సారాంశం ఇదే. క్రీస్తునందు మన మానసికవాతావరణం మీద తండ్రియైన దేవుడు అనేభావం చూపే సంయుక్త ఫలితం ఇదే. ఈ పాఠ్యోద్దేశం మనకిపుడు అర్థమైంది అందుచేత, మనం సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నిర్ణయానికి ఎలా చేరుకున్నామో మనమిపుడు ఆలోచిం చుదాం. ఈ ఆలోచనా ధోరణిని అనుసరించి, తప్పిపోయిన కుమారుడు అనే ఉప మానం వివరించు తండ్రి -కుమారుల సంబంధంలోని ఊహలలో ప్రతి దానిని వేరువేరుగా ఆలోచించుదాం. ఆ తరువాత దేవుని లక్షణాల జాబితాకంతటికీ తండ్రి భావాన్ని జతచేద్దాం. ఈ రెంటినీ సంయుక్తం చేసిన తరువాత క్రీస్తునందు మన మానసిక వాతావరణం మీద వాటి సంయుక్త ఫలితం ఎలా వుంటుందో నిర్ణయించుదాం.

ఉదాహరణకు -తమ బిడ్డలయందు తలిదండ్రులు స్థిరమైన ఆసక్తి కలిగి ఉంటారని నిర్ధారించినాము. తమ తలిదండ్రులు కలిగివున్న ఈ స్థిరమైన ఆసక్తిని పిల్లలు అర్థం చేసుకొంటే తమ జీవితాలలోనెరవేర్చటానికి ఒక ముఖ్యమైన పాత్ర వారికి ఉందని గుర్తించుకుంటారు. ఇతరులు ఏదికోరుకుంటున్నారో పిల్లలు గమనించి నపుడు, అదే రీతిలో వారు ప్రతిస్పందించాలని అనుకుంటారు. ఒక వ్యక్తి ఎంతగా అతనికి ఇష్టంగాఉంటే అంత ఎక్కువగా అతణ్ణి సంతోష పెట్టాటానికి కోరుకుంటాడు. ఇది ఒక నియమం. కాబట్టి, పిల్లలు ఎవరిని సంతోషపెట్టాలని కోరుకుంటారో వారి యొక్క ప్రభావ, ప్రాముఖ్యతలను బట్టి ఫలితం యొక్క బలం వృద్ధి అవుతూవుంటుంది.

ఈ నియమములను మనం మనకు అన్వయించినపుడు, క్రైస్తవులమైన మనలోని ప్రతి ఒక్కరి విషయంలోను తండ్రియైన దేవుడు స్థిరమైన ఆసక్తి కలిగివున్నాడని మనకు అర్థమౌతుంది. దేవుడు మన కోసం సిద్ధపరచిన మహిమను పొందకుండా మనలో ఏ ఒక్కరం కూడా తప్పిపోవాలని ఆయన కోరుకోవటం లేదు. ఆయన పోలికలో ఉండిన ఆత్మను ఆయన మన శరీరంలో ఉంచాడు (యాకోబు 3:9). ఆ ఆత్మకోసం ఆయన ఆసక్తి కలిగి ఉన్నాడు. మన తండ్రికి మనం ఎంతముఖ్యమైన వారమో గుర్తించినపుడు, జీవితంలో మనకు ఒక ప్రాముఖ్య మైనపాత్ర వుందని తెలిసికోగలుగుతాం. మన సృష్టికర్తయైన దేవుని లక్షణాలను తండ్రి అనే భావానికి చేర్చిన యెడల ఇది నిజమని తప్పక తెలుసు కుంటాము. మన తండ్రి సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడు, సర్వాంత ర్యామి, నిత్యుడు, ప్రేమాస్వరూపి అయినందున మనస్థానం మనకు మరింత ప్రాముఖ్యమైనదిగా అగుపిస్తుంది.

ఈ విషయానికి సంబంధించి సంయుక్త ఫలితం పిగ్మేలియను ప్రభావం వంటిది కావచ్చు. అభ్యాసన సిద్ధాంతంలో పిగ్మేలియను ప్రభావాన్ని గూర్చిన ప్రస్తావన వుంది. దీనినే కొందరు

స్వయంసాధన ప్రవచన భావం అని కూడా అంటారు. ఈ సిద్ధాంత ప్రకారం ఒక విద్యార్థికి అసాధారణ ప్రజ్ఞాలక్షణాలుఉన్నాయని ఉపాధ్యాయుడు నమ్ము తున్నట్లు ఆ విద్యార్థికి తెలిస్తే, వాడు ఆ ఉపాధ్యాయుని యొక్క ప్రవచనాన్ని సాధించా లనే కుతూహలం కలిగి ఉంటాడని సిద్ధాంతరీకరించారు. దేవునికుమారులుగా మన జీవితంలో ఒక ముఖ్య పాత్ర మనకు ఉందని మనం నమ్మితే, ఈ పాత్రను సాధించ టానికి కావలసిన బలం చేకూర్చునట్లు మన మానసిక వాతావరణం మీద ఆ నమ్మకమే ప్రభావం చూపుతుంది.

మనం ఒక బాహ్య ప్రభావాన్ని గూర్చి మాట్లాడు కుంటున్నాము. అధిగమించ టానికి కావలసిన అంతరంగిక శక్తిని అది మనకిస్తుంది. "మీరు ఆవగింజంత విశ్వాసముగలవారైతే ఈ కంబళి చెట్టును చూచి -నీవు వేళ్లతో కూడ పెల్లగింపబడి సముద్రములో నాటబడుమని చెప్పి నప్పుడు అది మీకు లోబడును" అని ప్రభువు చెప్పారు (లూకా 17:6). సృష్టికర్తయైన దేవుడు మన తండ్రి అని నమ్మటం వల్ల కలిగే ఒక సంయుక్త ఫలితం, ఎక్కడ బహిర్గతమౌతుందో తెలుసా? మన విషయంలో మనం నమ్మిన ప్రవచనాన్ని సాధించటానికి మనం కలిగివున్న మన శక్తిలో బహిర్గతమౌతుంది. అంటే, దేవుని కుమారులం అని మనం నమ్మినయెడల దేవుని కుమారులుగా జీవించటానికి ఆ నమ్మకమే మన మీద అద్భుతమైన ప్రభావం చూపుతుంది. (రోమా 8:16) మన యెడల దేవుడు ఆసక్తి కలిగిఉన్నాడని మనం నమ్మితే, సర్వశక్తుడైన ఆయనను సంతోషపరచాలని ఆశిస్తాము. తండ్రియైన దేవుడు అనే భావం ద్వారా లభించే సంయుక్త ప్రభావాలలో "క్రీస్తునందు" జీవించేవారికి లభించే ఒక సంయుక్త ప్రభావం ఇదే.

ఈ విధమైన ఈ క్రైస్తవ లక్షణాన్ని వివరించే బైబిలు పదం దైవభక్తి. దేవుని యెడల గౌరవపూర్వకమైన భయభక్తులు కలిగి, ఆయనకు ఇష్టమైన దానిని చేయటమే దైవభక్తి. దైవభక్తి గొప్పలాభసాధనమై ఉన్నదని పౌలు తిమోతికి చెప్పాడు (1 తిమోతి 3:16; 6:6). మంచివారముగా ఉండినందుకు మనకు బహుమానం దొరుకుతుంది. నిర్వర్తించటానికి మనకు ఒక పాత్ర ఉంది. మంచి చేసినందుకు ప్రతిఫలం దొరుకు తుంది అనే నిశ్చయత లోకంలో ఒక్క క్రైస్తవ జీవితంలోనే ఉంది. మనం ఎవరికిమేలు చేసామో వారు మనకు ప్రతిఫలం చెల్లించవచ్చు లేదా చెల్లించకపోవచ్చు. కానీ,దేవుడు మాత్రం మన మంచి క్రియలను మరువడు. తీర్పు దినమందు మనకు లభించు బహు మనాలకు ఇదే ఆధారం (2 కొరింథీ 5:10).

తండ్రి కలిగి ఉన్న మహిమ కుమారుడికి చెందుతుంది అనేది, తప్పిపోయిన కుమారుడు ఉపమానంలోని తండ్రీ -కుమారులసంబంధాన్ని గూర్చి మనం చెప్పే మరో ఊహ తండ్రి కలిగి ఉండిన మహిమ అధికంగా ఉంటే పిల్లలు అధికంగా ప్రభావితం చేయబడతారని చూడటం ఏమంత కష్టం కాదు. ఉదాహరణకు తప్పి పోయిన కుమారుని యొక్క తండ్రి ప్రక్క పొలంలోనే ఉండి పందులపొట్టు తింటుంటే తన కుమారుడికి ఇవ్వటానికి అతడికి మహిమ ఏముంటుంది?

ఇదే సూత్రాన్ని మనం క్రైస్తవ్యానికి అన్వయిస్తే, ఓ రెండు భావాల సంయుక్త ఫలితం వల్ల మన జీవితాలలో శక్తివంతమైన వరము మనకు ఎట్లు లభించిందో తెలుసుకోగలుగు తున్నాము. తండ్రి మహిమలో కుమారుడు పాలుపొందుతాడు అనే భావన క్రైస్తవులకు అన్వయిస్తుందని ముందే మనం ఎరుగుదుము. ఎందుకంటే, ఈ క్రింది మాటలు కొరింథీ పట్టణంలోని క్రైస్తవులతో చెప్పబడ్డాయి.

> *మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దము వలె ప్రతిఫలింప జేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడు చున్నాము.* *2 కొరింథీ. 3:18*

సృష్టికర్తయైన దేవుని లక్షణాలతో పై భావాన్ని చేర్చి ఆలోచన చేస్తే, మనకు అందుబాటులో ఉండిన మహిమస్థాయిని బట్టి మనం భ్రమసిపోతాము. "జయించు వానికి" ఆ మహిమ అను గ్రహింపబడబోవుచున్నదని యోహాను సూచించాడు. ఫిల దెల్ఫియా మరియు లవొదికయ పట్టణాల లోని సంఘాలకు ఈ క్రింది సందేశాలు వరుసగా పంపబడ్డాయి.

> *జయించు వానిని నా దేవుని ఆలయములో ఒక స్థంభముగా చేసెదను అందులో నుండి వాడు ఇక మీదట ఎన్నటికిని వెలుపలికిపోడు, మరియు నా దేవుని పేరును, పరలోకములో నా దేవుని యొద్ద నుండి దిగి వచ్చుచున్న నూతనమైన యెరూషలేమను నా దేవుని పట్టణపు పేరును, నా క్రొత్త పేరును వాని మీద వ్రాసెదను. నేను జయించి నా తండ్రితోకూడా ఆయన సింహాసనమునందు కూర్చుండి యున్న ప్రకారము జయించువానిని నాతోకూడ నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను.*
>
> *ప్రకటన 3:12,21.*

**మహిమ కొరకైన అవసరాన్ని**దేవుడు మనలో ఉంచాడు. క్రైస్తవుని పై దేవుడు తండ్రి అనే భావం చూపే సంయుక్త ప్రభావం ఏదనగా మన సహజ కోరికలలో ఒకటైన మహిమ అనే దానిని సంతృప్తిపరచుకొంటామనే నిరీక్షణను మనం కలిగిఉండటమే. మహిమాన్వితమైన పాత్ర కోసం దేవుడు మనల్ని సృష్టించాడు. ఈ అవసరాన్ని తీర్చుకోటానికి ఈ భావన (పాత్ర) ఈ లోకంలో మహిమను ఇవ్వదు. అయితే, మరణం తరువాత జీవములో సంపూర్ణ తృప్తిని పొందగలం అనే నిరీక్షణను అది మనకు ఇస్తుంది. ఒక సహజ వాంఛ సంతృప్తి కోసమైన నిరీక్షణ ప్రస్తుత జీవితంకోసం బలాన్ని చేకూర్చే ఆధారం అవుతుంది. "మనము చూడనిదాని కొరకు నిరీక్షించిన యెడల ఓపికతో దాని కొరకు కనిపెట్టుదుము" అని చెప్పి అపొస్తలుడైన పౌలు ఈ ఆలోచనను తెలియజేసాడు దయచేసి, రోమా 8:25 చదవండి. ఓర్పుఅనేది నిరీక్షణాఫలం. ఎందుకంటే, మన మహిమ మన కోసం పరలోకంలో దాచబడి వుంది. నిజంగా క్రైస్తవులమైన మనం ఘనమైన మహిమమార్గాన ప్రయాణించుచున్న రైలుబండిలోనే ఉన్నాము. అయితే, మనలో చాలా మంది క్రైస్తవులు ఓర్పులేని కారణంగా దిగకూడని స్టేషన్లలో వారి చివరి మజిలీ అయిన మరణానికి ముందే దిగిపోతున్నారు.

తప్పిపోయినకుమారుడు ఉపమానంలో తండ్రీ కుమారుల సంబంధానికి సంబం ధించి మనం గమనించిన మరో భావం ఏదనగా తమ పిల్లలను తల్లిదండ్రులు అర్థం చేసుకొనే విధానం. ఉపమానంలోని తండ్రి తన కుమారులను ఇద్దరినీ అర్థం చేసుకొన్నట్లే అగుపిస్తున్నాడు. తప్పిపోయినకుమారుడు ఇంటికి తిరిగి వచ్చినప్పుడు తండ్రి తన కుమారులకిద్దరికీ తగిన రీతిలో ఆలోచన చెప్పగలిగాడు. తన కుమారులు ఎలాటి పరిస్థితులలో ఉన్నారో అతడు అర్థం చేసుకొన్నాడు. తల్లిదండ్రులు తమ పిల్లలకు అత్యంతశ్రేష్ఠమైన క్రమశిక్షణ, హెచ్చరిక ఇవ్వగలరు, ఎందుకంటే, తమ పిల్లలయొక్క గతం, వర్తమానం మరియు భవిష్యత్ ఆశయాలు వారికి అర్థమౌతాయి అంతేకాదు పిల్లల యొక్క బలాలు, బలహీనతలు కూడా వారికి పూర్తిగా తెలుస్తాయి.

బుద్ధి సూక్ష్మత, జ్ఞానం ఎంత ఎక్కువగా తండ్రికి ఉంటే అంత శ్రేష్ఠంగా అతడు చెప్పే ఆలోచన వుంటుంది. క్రైస్తవుల ఆలోచనకర్తను గూర్చిన ఆలోచనే గొప్ప ఆదరణ గా వుంటుంది. దేవుడు సర్వజ్ఞానం గలవాడు అంతేకాదు, ఆయనే మనతండ్రి. అందుచేత, దేవుని మూలంగా ప్రేమాను రాగాలతో కూడిన సంరక్షణ దానితో పాటు జ్ఞాన యుక్తమైన ఆలోచన మనకు లభిస్తాయి. అవి మనకెంతో లాభదాయకం "అంగీకారయోగ్యమైన ఆలోచన మనకు దొరికింది" అనేది, దేవుడు మన తండ్రి అనే భావం మన మీద చూపిన సంయుక్త ప్రభావం. అత్యంత శ్రేష్ఠమైన ఆలోచనకర్త మనకున్నాడు. ఈ లోకాన్ని సృష్టించిన ఆ గొప్ప సృష్టికర్తకు మనం న్యాయమైన బిడ్డలం. అందుకే, మనకు సంభవించిన శ్రమల ద్వారా ప్రభువు చేయుశిక్షను అంగీకరిం చగలుగుతాం (హెబ్రీ. 12:4-13). వాస్తవానికి, మంచి విశ్వాసం కలవారమై మనకు సంభవించిన శ్రమలయందు ఆనందించగలుగుతాము (రోమా 5:3-5).

తప్పిపోయిన కుమారుడు ఉపమానం నుండి మనమింకా నేర్చుకోగలిగే మరో భావం ఏదనగా పిల్లలు మంచి చేయగోరుతున్నట్లు తెలియజేసినప్పుడు తండ్రులు క్షమిస్తారు మరియు అన్ని అవకాశాలు కలిపించి కుటుంబంలోనికి అంగీకరిస్తారు. పాపం ఒక తీవ్రమైన సమస్యే అయినా మన తండ్రియైన దేవుడు మన యెడల ఇదే వైఖరి కలిగివున్నాడు. తన యొక్క మహాజ్ఞానం, ప్రేమ అనువాటిని బట్టి దేవుడు మనలను నీతిమంతులుగా తీర్చటానికి, పరిశుద్ధ పరచటానికి "క్రీస్తునందు" యేర్పాటు చేసాడు. అది ఆయన జ్ఞానం (1 కొరింథీ. 1:30,31). తత్ఫలితంగా, మనయొక్క లోపాలు, బలహీనతలు అనువాటికి బదులు దేవుని యెదుట పరిశుద్ధులము, నీతిమంతులమునై ఉన్నాము. మనం అపరాధ భావం లేని వాతావరణాన్ని ఆనందిస్తాం. (హెబ్రీ. 10:1-4).

చివరి విషయం; తమ బిడ్డల ప్రాథమిక అవసరాలు తీర్చబడటానికి తల్లి దండ్రులు సాధన సంపత్తులను సమకూర్చవలసినవారై ఉన్నారు. దేవుడు మన తండ్రియై ఉన్నందున మన ఆకాంక్షల్ని ఆయన సంతోషంగా తీర్చుతాడు. తండ్రి యోగ్యత, శక్తి అనువాటి మీద బిడ్డలపై పడే ప్రభావ బలం ఆధారపడి వుంటుంది. మన ప్రాథమిక అవసరాలు తీర్చటంలో దేవునికి ఇబ్బంది ఏమీ ఉండదు. ఎందుకో తెలుసా? ఈ లోకం ఆయనదే. ఆదాము పాపం చేసిన నాటనుండి మన ముఖపు చెమట కార్చి ఆహారం సంపాదించుకోవాలని ఆయన మనలను కోరుతున్నాడు (ఆది. 3:19; 1 థెస్స. 4:11,12). అయితే మన ప్రాథమిక అవసరాలు తీరటానికి వీలుగా ఆయన మనకు ఒక క్షేత్రాన్ని అంటే ఆధారాన్ని ఇవ్వటానికి ఇష్టపడుతున్నాడు. ఈ దేహంలో మనం నివసించునంత కాలం మనకు కావలసినవాటిని దయచేయగల శక్తి ఆయనకు ఉందని యుగము లన్నింటా ఆయన నిరూపించు కున్నాడు. (మత్తయి 6:25-34; అపో. కార్య. 14:16,17).

మనం నివసించే మానసిక వాతావరణం మన మీద ప్రభావం చూపి, మన యొక్క శీలాన్ని, వ్యక్తిత్వాన్ని రూపుదిద్దుతుంది మన ఆనందం శీలం యొక్క బలంమీద, ఆరోగ్యకరమైన భావోద్రేకాల మీద ఆధారపడి వుంటుంది. ఈ భావోద్రేకాలే మన వ్యక్తిత్వాల్ని రూపొందిస్తాయి. దేవుడు మనలను సృష్టించినవాడనీ, ఆయనే మనతండ్రి అని నమ్మటం వల్ల మనకు లభించిన సంయుక్త ప్రభావం కారణంగా క్రైస్తవులమైనమనం సంతోషంగా ఉండగలం. మనం సృష్టింపబడటంలోని ఉద్దేశాన్ని నెరవేర్చటానికి కావలసిన బలం మనకు చేకూరిందని మనం ఇంతకు ముందే చూచినాము. ప్రియమైన పిల్లలుగా దేవుని హృదయంలో మనకు సముచిత స్థానం దొరికింది.

ఈ పాఠం వ్రాయుచున్న సమయానికి ప్రపంచ జనాభా ఏడువందల కోట్లు. దేవుని హృదయకుహరంలో మనలోని ప్రతి ఒక్కరికీ చోటు ఉంది. ఒకరి స్థానాన్ని మరొకరు భర్తీ చేయలేరు. ఆరోగ్యవంతమైన ఒక భౌతిక కుటుంబంలో జరిగేదేదో దేవుని కుటుంబంలో కూడా అదే జరుగుతుంది. అదేమనగా, కుటుంబంలో ఓ శిశువు జన్మించినా, లేదా ఓ తల్లి గర్భవతి అయినా తల్లిదండ్రుల హృదయంలో ఆ బిడ్డ కోసం ఓ ప్రత్యేకస్థానం నిర్ణయమౌతుంది. ఆ బిడ్డ ఇల్లు విడిచివెళ్లిపోయినా లేదా చని పోయినా అతని, ఆమె స్థానం ఖాళీగానే ఉండిపోతుంది. అంతేకాదు తల్లిదండ్రులు మరో డజనుమంది పిల్లలను కలిగివుండినప్పటికీ తప్పిపోయినవారి స్థానాన్ని ఏ ఒక్కరూ నింపలేరు. ఎందుకంటే, ఒక్కొక్కరికి ఒక్కొక్క స్థానం కేటాయించబడింది. దేవుని రాజ్య చరిత్రలో ఎల్లవేళలా శేషమే రక్షింపబడ్డారు. కానీ, మానవాళి యావత్తు ఎన్నడూ రక్షింపబడ లేదు. అందుకే, దేవుని హృదయ కుహరంలో ఖాళీ స్థానాలు చాలా ఉన్నాయి. (రోమా 11:5).

క్రైస్తవులమైన మనం దేవుడు మన తండ్రియని తెలుసుకొన్నాము. తత్ఫలితంగా, మనం దైవభక్తి కలిగి నడుచుకుంటాము. మహిమ కోసం మనం ఓపికతో కనిపెడు తున్నాము. ఈ మహిమ మన సహజకోరికలైన సాధన మరియు సాంఘీక అంగీకారం (దేవునితోను, ఇతరులైన పరలోకవాసులతోను అంగీకరింపబడుట) అనే వాటిని సంతృప్తిపరుస్తుంది. మన శ్రమలయందు మనం సంతోషిస్తాం. ఎందుకంటే, దేవుని కుమారులందరికీ మాదిరి అయిన యేసుక్రీస్తు యొక్క

సారూప్యములోకి మార్చబడ టానికి శ్రమలు కూడా అవసరమే (కొలస్స. 1:27). మనం పరిశుద్ధులం మరియు నీతిమంతులం. సృష్టికర్తే మన తండ్రి. ఆయన ప్రేమ కనికరం వల్ల మన ప్రాథమిక అవసరాలు తీరాయి. మనం సంతోషంగా బ్రతుకుతున్నాము.

లోక పరిధిలోని పరిపక్వత చెందిన ప్రజలు దేవుని సంకల్పం ప్రకారం నిర్మించ బడ్డామని వారు నమ్మక, ఈ లోకంలోనికి అకస్మికంగా వచ్చామని భావిస్తున్నారు. కాబట్టి, జంతువుల కంటే మానవులు ఏమంత ప్రాముఖ్యం కలవారు కాదని వారు వాదిస్తున్నారు. ఇది వారి ప్రపంచ దృక్పథము. ఈ లోకంలో వారు జీవించుచున్న కాలంలో ఇతరులైన మానవులు వారికి ఒక స్థానం ఇవ్వకపోతే, వారి సొంత పాత్రలను వారే రూపొందించుకుంటారు. మానవతావాది బోధించే ఉపదేశ సారాంశమిదే. మానవతా వాదం ఒక విధమైన మతం. ఎందుకంటే, మానవతావాదాన్ని అంగీకరించే మానవులంతా మానవత్వం మరియు అదృష్టం అనే వాటి మీదే వారి విశ్వాసాన్ని నిలుపుకోవాలి. అదృష్టం అనేది లోక సామెత అయింది. నాస్థికులు, మానవతావాదులు "లోకం అనే పరిధిలోనే" ఉన్నారు. మానవతా వాదం నందలి వారి విశ్వాసం, మరియు అదృష్టం వారి మానసిక పరిసరాలను ప్రభావితం చేస్తున్నాయి. అయితే, క్రైస్తవులమైన మనం "క్రీస్తునందు" వున్నాం. వారి మానసిక వాతావరణము అనేది నిత్యమైనఆత్మీయ తాకిడిని కోల్పోతుంది గనుక వారి జీవితములు ఒడిదుడుకులను ఎదుర్కొంటుంది.

మన సృష్టికర్త మరియు మన తండ్రియైన దేవుడ్ని తెలుసుకునే సంయుక్త ప్రభావము అనేది "నశించిన దానిని వెదకి రక్షించు" అనే యేసు పరిచర్యకు సేవ చేయునట్లు క్రైస్తవులైన మనము ఉపయోగకరమైన జీవితాలను జీవించేలా శక్తినిస్తుంది. లూకా 19:10. నమ్మకస్థులైన క్రైస్తవులైన మనం బుద్ధిశాలియైన ఒక వ్యక్తి మానవాళి కోసం ఒక సంకల్పాన్ని రూపొందించి ఈ విశ్వమును సృష్టించెనని నమ్మనివారిని కలుసు కోవడం మనకు విచారముగానే ఉంటుంది. "కీస్తునందు" ఆశీర్వాదములను ఆనం దించే మనము సాతాను రాజ్యమందు తమ స్వాభావిక అవసరతలను సంతృప్తిపరచు కోవడానికి పోరాడే వారికి క్రీస్తు రాజ్య సువార్తను ప్రకటించాలని కోరుతున్నాము (ఎఫెసీ. 2:1-3). "క్రీస్తునందు" వారిని దేవుడు తన ప్రియపుత్రులుగా దత్తత చేసుకుంటాడనే మంచివార్తను వారికి ప్రకటించి, "లోకము నందున్న" పందులదొడ్డిలో నుండి వారిని వెలుపలికి పిలుద్దాము. క్రైస్తవుల మానసిక వాతావరణంపై తండ్రియైన దేవుడు అనే భావం చూపించే సంయుక్త ప్రభావ ఫలితంగా మనం ఇంకా అనేకమైన ఇతర ఆశీర్వాదాలను వెలికితీయ గలమని నిశ్చయంగా చెప్పవచ్చు. (2 కొరింథీ.6:17,18).

## చర్చ కోసం ప్రశ్నలు

1. సృష్టికర్తయైన మన దేవుని యొక్క లక్షణాలను వరుసగా వ్రాయండి. ప్రతి లక్షణానికి ఒక వచనం ఇవ్వండి?
2. సంయుక్తవాదం (synergism) అంటే ఏమిటి?
3. క్రైస్తవుని మీద సంయుక్త ప్రభావాన్ని చూపే రెండు భావాలు ఏవి?
4. తండ్రియైన దేవుడు అనే భావం మొదటిసారిగా లేఖనాల్లో ఎప్పుడు ప్రస్తావించబడింది?
5. "తండ్రి" అనేమాట భావం ఏమిటి?
6. తప్పిపోయిన కుమారుడు ఉపమానం నుండి తండ్రి కుమారుల సంబంధంలోని భావాలను వరుసగా వ్రాయండి?
7. 2 కొరింథీ. 6:16-18; రోమా. 4:21 లలో ఈ పాఠం యొక్క ఉద్దేశానికి సంబంధించినసంగతులు ఏమున్నాయి?
8. తన తండ్రికి తన యెడల ప్రత్యేక ఆసక్తి వుందని అర్థం చేసికొన్న బిడ్డ తన జీవితంలో ఎలాంటి పాత్ర వుందని గుర్తిస్తాడు?
9. "పిగ్మేలియను ప్రభావం" అంటే ఏమిటి ? తండ్రీ కుమారుల సంబంధానికి ఇది ఎట్లు వర్తిస్తుంది? నీ జవాబును క్రైస్తవులకు అన్వయించుము.
10. మహిమకావాలనే మన సహజ కోరికను తండ్రియైన దేవుడు అనే భావం కలిగించు సంయుక్త ప్రభావం ఎట్లు సంతృప్తిపరుస్తుంది?
11. "జయించువానికి" ఏమి అనుగ్రహింపబడబోవుచున్నదని అపొస్తలుడైన యోహాను చెప్పాడు?
12. తండ్రి ఆలోచన చెప్పటంలోను, ఇతరులు ఆలోచన చెప్పటంలోను ఉండే భేదమేమిటి?
13. తండ్రులు తమ పిల్లలను క్షమించటానికి ఎప్పుడు ఇష్టపడతారు?
14. తండ్రి యోగ్యత బిడ్డలపై ఎలాంటి ప్రభావం చూపుతుంది? క్రైస్తవ్యానికి దీనిని అన్వయించుము.
15. మన పాఠ్యోద్దేశాన్ని 2 థెస్స. 2:16, 17 ఎలా నెరవేర్చుతుంది?